MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 351 | బుధవారం 12 నవంబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-







# ప్రతి పేదవాడికీ సొంతిల్లు నిర్మిస్తాం

2029లోగా ఆ కల నెరవేరుస్తాం

ఇల్లు లేని పేదల గుర్తింపు ప్రక్రియ డిసెంబర్ 1వ తేదీ నాటికి పూర్తి

వచ్చే ఉగాది రోజున 5.90 లక్షల గృహ ప్రవేశాలు చేయిస్తాం

ఇళ్ల నిర్మాణం నిమిత్తం ముస్లింలకు అదనంగా రూ. 50 వేలు

రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల గృహప్రవేశాలను వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం

అన్నమయ్య జిల్లా, దేవగుడిపల్లె ప్రజావేదిక సభలో సీఎం చంద్రబాబు

రాయచోటి

రాష్ట్రంలో పేదలు సొంతిల్లు లేనివారంటూ ఎవరూ ఉండకూడదని.. ఆ కల 2029 నాటికి పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వచ్చే ఉగాది రోజున మరో 5.90 లక్షల గృహ ప్రవేశాలు చేయిస్తామని ప్రకటించారు. అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం చిన్నమండెం మండలం దేవగుడిపల్లిలో బుధవారం జరిగిన సామూహిక గహ ప్రవేశాల కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల ఇళ్లను దేవగుడిపల్లె సభా ప్రాంగణం నుంచే వర్చువల్ గా ప్రారంభించారు. పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి స్వయంగా ఇంటి తాళాలు అందజేశారు. సొంత స్థలాలున్న పలువురికి ఇళ్లు ని ర్మించుకునేందుకు అనుమతి పత్రాలు అందజేశారు. - మిగతా3లో








## యుద్ధ ప్రాతిపదికన పనులు చేయాల్సిందే

- మొంథా తుఫాను కారణంగా దెబ్బతిన్న ఫీడర్ కెనాల్ గండ్లు, జంట సొరంగాల్లో డీవాటరింగ్ పనులను ఇరిగేషన్ నిపుణుల బృందంతో పరిశీలించారు.
- ఫీడర్ కెనాల్ గండి పూడిక పనులు, టన్నెల్స్‌లో డీవాటరింగ్ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశాలు
- లక్ష్యం మేరకు వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తి చేసేలా చంద్రబాబు ఆదేశాలతో నిరంతరం పర్యవేక్షణ చేస్తా

ప్రకాశం

వెలిగొండ ప్రాజెక్టు పనులను మంత్రి నిమ్మల రామానాయుడు ఈరోజ (బుధవారం) పరిశీలించారు. వారం రోజుల వ్యవధిలోనే రెండోసారి ప్రాజెక్టును మంత్రి పరిశీలించారు. మొంథా తుఫాను కారణంగా దెబ్బతిన్న ఫీడర్ కెనాల్ గండ్లు, జంట సొరంగాల్లో డీవాటరింగ్ పనులను ఇరిగేషన్ నిపుణుల బృందంతో పరిశీలించారు. ఇటీవల ఫీడర్ కెనాల్ గండి పూడిక పనులు, టన్నెల్స్‌లో డీవాటరింగ్ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని - మిగతా3లో

## పోరాడి ఓడిన ఆంధ్ర మహిళా క్రికెట్ జట్టు

ఉమెన్స్ అండర్ 19 టి20 ట్రోఫీ ఎలైట్ ఫైనల్‌లో కర్ణాటక విజయం

రన్నర్స్ గా ఆంధ్ర మహిళా క్రికెట్ జట్టు



అంకుశం స్పోర్ట్స్ ప్రతినిధి విజయవాడ నవంబర్ 12

కోల్‌కతాలోని జేయు సెకండ్ క్యాంపస్, సాల్ట్ లేక్ వేదికగా బుధవారం జరిగిన ఉమెన్స్ అండర్ 19 టి20 ట్రోఫీ ఎలైట్ ఫైనల్ మ్యాచ్‌లో కర్ణాటక జట్టు 7 వికెట్ల తేడాతో ఆంధ్ర జట్టుపై విజయం సాధించి ట్రోఫీని గెలుచుకుంది. టాస్ గెలిచి తొలిత బ్యాటింగ్ చేసిన ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ జట్టులో సేతు సాయి 46 బంతుల లో 6 ఫోర్ ల సహాయంతో 45 పరుగులు , దీక్ష కాట్రగడ్డ 21 బంతుల లో 2 సిక్స్ లు , 5 ఫోర్ ల సహాయంతో 34 పరుగులు చేయగా, ఆంధ్ర జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 119 పరుగులు చేసింది. అనంతరం 120 పరుగుల విజయ లక్ష్యంతో బరిలో దిగిన కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ జట్టు మరో 2.2 ఓవర్లు మిగిలి ఉండగానే మూడు వికెట్లు కోల్పోయి 120 పరుగులు సాధించి విజయ లక్ష్యాన్ని చేరుకుంది - మిగతా2లో

## ఉనికి కోసం జగన్ అండ్ బ్యాచ్ డ్రామాలు

ఆనాడు మెడికల్ కాలేజీలను జగన్ ఎందుకు నిర్మించలేకపోయాడు..?

అభివృద్ధి నిరోధకుడు జగన్ : మంత్రి సవిత



అంకుశం ప్రతినిధిపెనుకొండ/శ్రీసత్యసాయి : నవంబర్ 12

మెడికల్ కాలేజీల నిర్మాణంపై ఉనికి కోసం వైసీపీ అనవసర రాద్ధాంతం చేస్తోందని, ఎట్టి పరిస్థితుల్లోనైనా పీపీపీ మోడల్ లో మెడికల్ కాలేజీలు నిర్మించి తీరుతామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. కల్తీ మద్యం తయారీలో అన్ని వేళ్లూ తాడేపల్లి ప్యాలెస్ వైపు చూపిస్తున్నాయని, కల్తీ నెయ్యి ఘటనలో అన్ని కళ్లూ ఆ ప్యాలెస్ వైపే చూస్తున్నాయని, కల్తీకి కేరాఫ్ అడ్రాస్ జగన్ ప్యాలెస్ అని మంత్రి తీవ్రంగా విరుచుకుపడ్డారు. శ్రీసత్యసాయి - మిగతా2లో

## దేశ, విదేశీ పెట్టుబడిదారులతో విశాఖ కిటకిట

14, 15 తేదీల్లో సీఐఐ ఆధ్వర్యంలో సదస్సు

పెట్టుబడిదారులతో భేటీ కానున్న సీఎం చంద్రబాబు

రాష్ట్రంలో పెట్టుబడులు, యువతకు ఉద్యోగాలే లక్ష్యంగా భాగస్వామ్య సదస్సు

సదస్సును ప్రారంభించనున్న ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్

అమరావతి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) సంయుక్తంగా నిర్వహిస్తున్న 30వ 'సి.ఐ.ఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్-2025' కోసం విశాఖ సన్నద్ధం అయ్యింది. గ్రీన్ ఎనర్జీ, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, స్పేస్, డిఫెన్స్, టూరిజం రంగాల్లో భారీగా పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు విశాఖపట్నంను భారత తూర్పు తీరంలో - మిగతా3లో





## ఢిల్లీ లో మంత్రి నారా లోకేష్‌కి టిడిపి ఎంపీలు ఘనస్వాగతం

సహచర ఎంపీలతో స్వాగతం పలికిన ఎంపీ కేశినేని శివనాథ్ సానా సతీష్ బాబు

# ఉనికి కోసం జగన్ అండ్ బ్యాచ్ డ్రామాలు

-మొదటిపేజీ తరువాయి

జిల్లా పెనుకొండ పట్టణంలో సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. 17 మెడికల్ కాలేజీల నిర్మాణమంటూ అట్టాహాసంగా భూమి పూజ చేసిన జగన్ వాటిని ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. 2014-19లో అప్పటి చంద్రబాబు ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధికి గాలికొదిలేశాడన్నారు. రాజధాని అమరావతిని, పోలవరాన్ని, బీసీ గురుకులాలను, టిడ్కో ఇళ్ల నిర్మాణాలను పట్టించుకోలేదన్నారు. బీసీ గురుకులాలు, టిడ్కో ఇళ్లు చంద్రబాబు ప్రభుత్వ హయాంలోనే 70, 80 శాతం పూర్తయ్యాయని, నిధులున్నా ఆ నిర్మాణాలను పూర్తిచేయకుండా జగన్ అభివృద్ధిని అడ్డుకున్నాడని విమర్శించారు. చంద్రబాబుకు పేరు వస్తుందనే ఆ నిర్మాణాలను అర్థాంతరం విడిచిపెట్టేశాడన్నారు. అభివృద్ధి నిరోధకుడు జగన్ అని మంత్రి సవిత ఘాటుగా విమర్శించారు.

**జగన్ ఎందుకు పూర్తి చేయలేదు..?**

ప్రచార ఆర్భాటం కోసం 17 మెడికల్ కాలేజీలు నిర్మిస్తున్నామంటూ ఓ బూటకపు భూమి పూజ చేశాడని జగన్ పై మంత్రి సవిత మండిపడ్డారు. పీపీపీ మోడల్ అయితేనే మెడికల్ కాలేజీలు పూర్తవుతాయన్న విషయం జగన్ కు తెలుసన్నారు, కాని, రాజకీయ ఉనికి కోసం మెడికల్ కాలేజీలపై కోటి సంతకాల సేకరణ అంటూ డ్రామా మొదలెట్టాడన్నారు. మెడికల్ కాలేజీలకు భూమి పూజ చేసిన వ్యక్తి, వాటి నిర్మాణాలను ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. కల్తీ మద్యం తయారీలో అన్ని వేళ్లూ తాడేపల్లి ప్యాలెస్ వైపు చూపిస్తున్నాయని, కల్తీ నెయ్యి ఘటనలో అన్ని కళ్లూ ఆ ప్యాలెస్ వైపే చూస్తున్నాయని, కల్తీకి కేరాఫ్ అడ్రాస్ జగన్ ప్యాలెస్ అని విమర్శించారు.

**మా పాలనలో కక్ష సాధింపుల్లేవ్...**

సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అభివృద్ధికి బాటలు వేస్తోందని మంత్రి సవిత వెల్లడించారు. జగన్ హయాంలో భూమి పూజ చేసిన వదిలేసిన మూడు లక్షల ఇళ్లను పూర్తి చేసి, పేదోడి సొంతింటి కలను సీఎం చంద్రబాబు నెరవేర్చారన్నారు. జగన్ మాదిరిగా కాకుండా, పేదల ఇళ్ల పూర్తికి సీఎం చంద్రబాబు నిధులు మంజూరు చేశారన్నారు. ఇదీ సీఎం చంద్రబాబు పాలనా దక్షతకు, దార్శనికతకు నిదర్శనమన్నారు.

**పీపీపీ మోడల్లో నిర్మించి తీరుతాం..**

మొదటి విడతలో పది మెడికల్ కాలేజీలను పీపీపీ మోడల్ లో నిర్మించి తీరుతామని మంత్రి సవిత స్పష్టంచేశారు. మెడికల్ కాలేజీలను త్వరగా నిర్మించి, విద్యార్థులకు, వైద్య సేవలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. దేశంలో ఎన్నో అభివృద్ధి పనులను పీపీపీ మోడల్ లోను చేపడుతున్నారన్నారు. ఈ విషయం జగన్ కు తెలుసని, రాజకీయ ఉనికి కోసం కోటి సంతకాలు, ఆందోళనలు అంటూ డ్రామా రాజకీయాలు చేస్తున్నారని జగన్ పైనా, వైసీపీ నాయకులపైనా మంత్రి సవిత విరుచుకుపడ్డారు. కాంట్రాక్టర్లను, అధికారులను జగన్ బెదిరిస్తున్నాడని, ఆయనకు గాని, ఆయన బ్యాచ్ కుగాని రాష్ట్రంలో

# దేశ, విదేశీ పెట్టుబడిదారులతో విశాఖ కిటకిట

-మొదటిపేజీ తరువాయి

గ్లోబల్ ట్రేడ్ గేట్‌వే గా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు భావిస్తున్నారు. విశాఖలోని ఆంధ్ర విశ్వ విద్యాలయ ఇంజినీరింగ్ కాలేజ్ గ్రౌండ్స్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా సదస్సు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. పార్టనర్స్ ఇన్ ప్రోగ్రెస్ %-% ఇండియాస్ రోడ్ మ్యాప్ టు వికసిత్ భారత్%-%2047' థీమ్‌తో ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. 100కి పైగా విదేశీ ప్రతినిధులు పాల్గొనే అవకాశంతో పాటు పెట్టుబడులకు సంబంధించి 30కి పైగా అవగాహనా ఒప్పందాలు జరగనున్నాయి. బుధవారం నుంచి సదస్సు ముగిసే శనివారం వరకు వివిధ సంస్థల ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అవుతారు. రాష్ట్రంలో ప్రాంతాల వారీగా వివిధ రంగాల్లో పెట్టుబడులకు గల అవకాశాలను ముఖ్యమంత్రి ఈ వేదిక నుంచి వారికి వివరించనున్నారు. అలాగే రౌండ్ టేబుల్ సమావేశాలు, ప్రధాన థీమ్ సెషన్లు నిర్వహిస్తారు. పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు 12న విశాఖలో భారత్ ఫోర్జ్ వైస్ చైర్మన్ అమిత్ కళ్యాణితో సమావేశం అవుతారు. 13న విశాఖలోని నొవటెల్‌లో 'పార్టనర్స్ ఇన్ ప్రోగ్రెస్ %-% ఇండియా - యూరప్ కోపరేషన్ ఫర్ సస్టైయినబుల్ గ్రోత్' అంశంపై జరిగే ఇండియా-యూరోప్ బిజినెస్ రౌండ్‌టేబుల్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొంటారు. గ్రీన్ షిఫ్ట్, సస్టైనబుల్ ఇన్నోవేషన్, యూరోపియన్ పెట్టుబడులపై చర్చలు జరుపుతారు. మధ్యాహ్నం తైవాన్, ఇటలీ, స్వీడన్, నెదర్లాండ్స్ ప్రతినిధులతో ముఖ్య భేటీలు ఉన్నాయి. ఎస్పీపీ పంప్స్ లిమిటెడ్, రెన్యూ పవర్, బాలాజీ యాక్షన్ బిల్డ్ వెల్, మురుగప్ప గ్రూప్, జూల్ గ్రూప్, హీరో ఫ్యూచర్ ఇంజినీర్స్ ప్రతినిధులతో సీఎం సమావేశమై చర్చిస్తారు. సాయంత్రం 'వైజాగ్ ఎకనమిక్ రీజియన్' కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం 'స్పెషల్ మీటింగ్ ఆఫ్ సీఐఐ నేషనల్ కౌన్సిల్'కు హాజరవుతారు. 14న 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సును భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రారంభించనున్నారు.



ఏపీ పెవిలియన్ ప్రారంభోత్సవంలో కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ కూడా పాల్గొంటారు. యూసుఫ్ అలీ, బాబా కళ్యాణి, కరణ్ అదానీ వంటి విశిష్ట అతిథులు దీనికి హాజరు కానున్నారు. సదస్సు ప్రారంభ కార్యక్రమం తర్వాత 'టెక్నాలజీ, ట్రస్ట్, ట్రేడ్' సెషన్ జరగనుంది. మధ్యాహ్నం జరిగే 'ఏఐ ఫర్ వికసిత్ భారత్' సమావేశంలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. ఆర్టిఫీషియల్ ఇంటిజెన్స్ ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వద్ధికి ఏ విధంగా దోహద పడుతుందో సీఎం తన ప్రసంగంలో వివరిస్తారు. సింగపూర్ నుంచి విజయవాడకు నేరుగా విమాన సర్వీసులు నడిపేలా రాష్ట్ర ప్రభుత్వం సింగపూర్ ప్రతినిధులతో ఒప్పందం చేసుకోనుంది. సాయంత్రం రాష్ట్ర ఆర్థిక శాఖ నిర్వహించే 'రీఇమేజినింగ్ పబ్లిక్ ఫైనాన్స్ సమ్మిట్'లో సీఎం పాల్గొంటారు. సంజీవ్ గోయింకా గ్రూప్ వైస్ చైర్మన్‌తో సమావేశమై అనంతరం విశాఖలో లులూ నిర్మించే నూతన మాల్‌కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారు. రాత్రికి వివిధ కంపెనీలు ప్రభుత్వ ప్రతినిధులు, ఆహ్వానితుల గౌరవార్థం ఇచ్చే గాలా డిన్నర్‌లో పాల్గొంటారు. 15న ఉదయం బ్లూమ్‌బెర్గ్ మీడియా ఇంటరాక్షన్‌లో సీఎం పాల్గొంటారు. తర్వాత రేమండ్, శ్రీసిటీ, ఇండోసోల్ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. అలాగే... బహ్రెయిన్, న్యూజిలాండ్, కెనడా, జపాన్ ప్రతినిధులతో భేటీ అవుతారు. మధ్యాహ్నం వరల్డ్ ఎకనమిక్ ఫోరానికి చెందిన 'సెంటర్ ఫర్ ఫ్రంటియర్ టెక్నాలజీస్'ను ప్రారంభిస్తారు. అనంతరం గూగుల్ సంస్థ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం ఎవోయూల మార్పిడి కార్యక్రమం నిర్వహించనున్నారు. సదస్సు చివరిగా ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియా సమావేశం నిర్వహిస్తారు. భాగస్వామ్య సదస్సుతో సాధించిన ఫలితాలను వివరిస్తారు. సీఐఐ భాగస్వామ్య సదస్సు నిర్వహించడం ద్వారా రాష్ట్రానికి రూ. 10 లక్షల కోట్ల వరకు పెట్టుబడులు వస్తాయని, ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు జరుగుతాయని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

# కంటికి కునుకు లేకుండా చేస్తున్న 22ఏ

**కాకినాడ :** ఆంధ్రప్రదేశ్‌లో 22ఎ సమస్య లక్షల మంది ఏపీ ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. 1977లో అమలు చేసిన ఏపీ అసైన్డ్ ల్యాండ్ చట్టం కింద పేదలు, భూమి లేని కుటుంబాలకు కేటాయించిన 35.4 లక్ష ఎకరాల భూములు ఇప్పటికీ వివాదాల్లోనే ఉన్నాయి. ఈ భూములు రిజిస్ట్రేషన్ చేయకుండా, ట్రాన్స్‌ఫర్ చేయకుండా 22ఎ లిస్ట్‌లో ఉంచడం వల్ల లక్షలాది మంది రైతులు, కుటుంబాలు ఆర్థిక నష్టాలు, సామాజిక అస్థిరత్వానికి గురవుతున్నారు. ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వం పరిష్కారాలు ప్రకటించినప్పటికీ, మార్చి 2025 నుంచి జూన్ 2026 వరకు విస్తరించిన ఆలస్యం ప్రజల అసంతృప్తిని పెంచుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో 22ఎ భూముల సమస్యలు అసైన్డ్ చట్టం అమలు తీరుతో ప్రారంభమయ్యాయి. ఈ చట్టం ప్రకారం, ఎాఅ/ూు, ఃఅ, మైనారిటీలు, భూమిలేని పేదలకు కేటాయించిన భూములను ట్రాన్స్‌ఫర్ చేయకూడదని నిబంధనలు విధించారు. ఈ భూములు 'ప్రొటెక్టెడ్' గా ఉండాలని ఉద్దేశ్యం. కానీ భూములు పొందిన అనేక మంది వాటిని అమ్ముకోవడం, బదలాయించడం చేశారు. అలాగే రికార్డుల ఫ్రాడ్ వల్ల డాటెడ్ ల్యాండ్స్ గా మారాయి. వైఎస్‌ఆర్‌సీపీ హయాంలో ఇష్టం వచ్చినట్లుగా 22ఎను అమలు చేస్తూ నిర్ణయం తీసుకోవడంతో సమస్య తీవ్రం అయింది. ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ప్రతి కాలనీ.. ప్రతి భూమిపై 22జీ అమలు చేశారు. కొన్ని చోట్ల ఆయా కాలనీల వాసుల వద్ద ప్రభుత్వం డబ్బులు తీసుకుని రిజిస్ట్రేషన్ చేసింది. అంటే..అధికారికంగా అమ్మేసింది. గుంటూరులోని నల్లకుంటగా పిలిచే లక్ష్మీరఘురామయ్య నగర్ ఒకప్పుడు పేదలకు ప్రభుత్వం చిన్న చిన్న స్థలాల రూపంలో ఇచ్చింది. తర్వాత వాటిని నామినల్ ధరకు వారికి అమ్మకపు రిజిస్ట్రేషన్ చేసింది.కానీ వైసీపీ హయాంలో ఈ కాలనీని కూడా 22జీ కిందకు తెచ్చారు. ఈ కారణంగా ప్రజలు ఆస్తి ఉన్నా..దాన్ని బదలాయించుకోలేకపోతున్నారు. అదే సమయంలో రాజకీయకక్షలు తీర్చుకోవడానికి కూడా ఈ చట్టాన్ని దుర్వినియోగం చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. అలాగే తమకు కావాల్సిన భూములకు మాత్రం ఫ్రీహోల్డ్ ఇచ్చి భూముల్ని కొట్టేసే కుట్ర చేశారన్న ఆరోపణలు రావడంతో 2024లో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వా 20



లక్షల ఎకరాల రిజిస్ట్రేషన్ ఫ్రీజ్ విధించారు. మొత్తం అవకతవకలపై విచారణ జరుపుతున్నారు. ఈ సమస్యలు రైతులు, చిన్న వ్యాపారులు, మధ్యతరగతి కుటుంబాలను బాధిస్తున్నాయి. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, గుంటూరు జిల్లాల్లో లక్షలాది అప్లికేషన్లు అఅఒం కు వచ్చాయి. ఎాఅ/ూు కమ్యూనిటీలు ఎక్కువగా ప్రభావితమవుతున్నారు, ఎందుకంటే ఈ భూములు వారి జీవనాధారం. 2025 జూలైలో రిజిస్ట్రేషన్ ఫ్రీజ్ రెండో సంవత్సరంలోకి ప్రవేశించడంతో సమస్య పరిష్కారం కోసం ఎదురు చూస్తూ అలసిపోతున్నారు. ప్రస్తుత రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్ జనవరి 2025లో 22ఎ బ్యాన్ లిఫ్ట్ చేస్తామని ప్రకటించారు. డిస్ట్రిక్ట్ కలెక్టర్లకు మూడు రోజుల్లో రిపోర్ట్ సమర్పించమని ఆదేశాలు ఇచ్చారు. మార్చి 25, 2025న మంత్రి "ప్రైవేట్ ల్యాండ్స్‌ను 22ఎ లిస్ట్ నుంచి తొలగించమని" కలెక్టర్లకు సూచించారు. యాక్ట్‌లో అప్పీల్ అథారిటీని ఆర్డీఎలకు మార్చి, డిస్ప్యూట్ రిసాల్వ్ చేయడానికి వేగం తీసుకురావాలని చెప్పారు. తర్వాత డిస్ట్రిక్ట్-లెవల్ అసైన్‌మెంట్ కమిటీలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సెప్టెంబర్ 16, 2025లో మార్చి నుంచి మూడు నెలల్లో పరిష్కరిస్తామని ప్రామిస్ చేశారు. కానీ ఇప్పటికీ పరిష్కారం కాలేదు. భూ సమస్యల పరిష్కారం అంత తేలిక కాదు. కానీ పరిష్కారం అసాధ్యం వైసీపీ హయాంలో జరిగిన అవకతవకల ఇన్వెస్టిగేషన్ కు అధిక సమయం పడుతోందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ల్యాండ్ రీ-సర్వేలు, డిస్ట్రిక్ట్ కమిటీల ఏర్పాటు ? జనవరి 20, 2025 నుంచి రీ-సర్వే ప్రారంభించారు, కానీ పూర్తి అమలుకు 4-6 నెలలు పడుతుందని అంటున్నారు. కానీ ఎప్పటికప్పుడు త్వరలో అంటున్నారు కానీ.., పరిష్కారం దిశగా ఆలోచనలు చేయడం లేదు. ఉనీఓ రికమెండేషన్లు, డిజిటల్ రికార్డులు భూ-రక్ష వంటివి ద్వారా త్వరిత పరిష్కారం సాధ్యమేనని ప్రభుత్వానికి చిత్తశుద్ధే ఉండాలని అంటున్నారు. మరి ప్రభుత్వం ఆలకిస్తుందా ? ప్రభుత్వాలే సృష్టించిన పేదల కష్టాలు తీరుస్తుందా?

## పోరాడి ఓడిన ఆంధ్ర మహిళా క్రికెట్ జట్టు

-మొదటిపేజీ తరువాయి

. కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ బౌలర్లలో జె.దీక్ష 4 ఓవర్లలో 21 పరుగులు ఇచ్చి ఐదు కీలక వికెట్లు తీసి కర్ణాటక విజయంలో కీలకపాత్ర పోషించింది. లీగ్ దశలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఫైనల్ కు చేరుకున్న ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ జట్టు చివరి మ్యాచ్లో విజయం సాధించినప్పటికీ ఓవరాల్ ప్రదర్శనలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ మహిళా క్రీడాకారులు తమ సత్తా చాటారు. మహిళా క్రికెట్ జట్టుకు హెడ్ కోచ్ గా రమాదేవి వ్యవహరించారు రన్నర్స్ గా గెలుపొందిననిలబడిన ఆంధ్ర అండర్ 19 మహిళా క్రికెట్ జట్టుకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు కేశినేని చిన్ని రాష్ట్ర కార్యదర్శి సానా సతీష్ బాబు అభినందనలు తెలిపారు ఓటమితో నిరుచాపడకుండా భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఇది ప్రారంభం మాత్రమే అని భవిష్యత్తులో ఆంధ్ర మహిళా క్రికెట్ జట్లు మరిన్ని విజయాలు సాధిస్తాయని సానా సతీష్ బాబు, కేశినేని చిన్ని ఆశ భావం వ్యక్తం చేశారు

## ఢిల్లీలో మంత్రి నారా లోకేష్‌కి టిడిపి ఎంపీలు ఘనస్వాగతం

**అంకుశం ప్రతినిధిఢిల్లీ నవంబర్ 12 :** విశాఖపట్నంలో ఈ నెల 14, 15 తేదీల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు సంబంధించి కర్టెన్ రైజర్ ప్రోగ్రామ్ లో పాల్గొనేందుకు బుధవారం ఢిల్లీ విచ్చేసిన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కు తెలుగుదేశం పార్టీ ఎంపీలు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు కేసినేని శివనాథ్ ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబుపుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. ఢిల్లీ విమానాశ్రయంలో మంత్రి నారా లోకేష్ కు కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ , ఎంపీలు బైరెడ్డి శబరి, సానా సతీష్,ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ లతో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ సానా సతీష్ బాబు స్వాగతం పలికారు. అనంతరం నారా లోకేష్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు పలువురు కేంద్ర మంత్రులను కలిసి విశాఖపట్నంలో జరిగే కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా కోరారు

## ప్రతి పేదవాడికీ సొంతిళ్లు నిర్మిస్తాం..

-మొదటిపేజీ తరువాయి

అనంతరం ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "మంగళవారం నాడు కనిగిరిలో ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభించాం. ఆ మరుసటి రోజే పేదలకు ఇళ్లు ఇవ్వడం ఆనందంగా ఉంది. పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. ఇల్లంటే కేవలం నాలుగు గోడలు కాదు... ఒక కుటుంబానికి గౌరవం, సంతోషం, భద్రత, భరోసా. 1984లో ఎన్టీఆర్ దేశంలోనే మొదటిసారిగా పక్కా ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించడంతో అడుగడుగునా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అయినా అధికారంలోకి వచ్చిన 17 నెలల్లో 3 లక్షల ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేశాం. పీఎంఏవై బీఎల్సీ కింద 2,28,034 ఇళ్లు, పీఎంఏవై గ్రామీణ్ కింద 65,292 ఇళ్లు, పీఎంఏవై జన్మన్ కింద 6,866 ఇళ్లు మొత్తం కలిపి 3,00,192 ఇళ్లు నిర్మించాం."అని సీఎం చంద్రబాబు తెలిపారు. '2014%-%2019 మధ్య రూ.16 వేల కోట్ల వ్యయంతో 8 లక్షల ఇళ్లు పూర్తి చేశాం. గత ప్రభుత్వం పేదల సొంతింటి కలను చిదిమేసింది. 4.73 లక్షల ఇళ్లు రద్దు చేయడమే కాకుండా... 2.73 లక్షల మంది లబ్దిదారులకు చెల్లించాల్సిన రూ.900 కోట్లు బకాయిలు పెట్టింది. ఆ బకాయిలను చెల్లించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది. గత పాలకులు గహ నిర్మాణ రంగాన్ని నిర్వీర్యం చేశారు. నివాస యోగ్యం కాని చోట్ల పేదలకు స్థలాలు ఇచ్చారు... ఇళ్లు నిర్మించకుండా వదిలేశారు. ఇళ్ల స్థలాల స్కీం పేరుతో స్కాం చేశారు. చదును చేసే పేరుతో అవినీతికి పాల్పడ్డారు. చివరకు ఇసుకలోనూ కోట్లు దోచుకున్నారు. ఐదేళ్లలో కేంద్రం డబ్బులిచ్చినా రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకుండా అభివద్ధిని అడ్డుకున్నారు. ఇది పేదల ప్రభుత్వం. పేదలకు న్యాయం చేయడం కోసం అనునిత్యం పని చేస్తున్నాం. ఇళ్ల నిర్మాణానికి కేంద్రం ఇచ్చే డబ్బే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇస్తోంది. పట్టణ ప్రాంతాల్లో రూ.2.50 లక్షలు, గ్రామీణ ప్రాంతంలో రూ.2 లక్షలు ఆర్థిక సాయం చేస్తోంది. దీనికి అదనంగా ఎస్సీ, బీసీలకు రూ.50,000, ఎస్టీలకు రూ.75,000, పీవీటీజీలకు రూ.1,00,000 చొప్పున ఇస్తున్నాం. ఇకపై ముస్లింలకు కూడా రూ. 50 వేలు అదనంగా అందజేస్తాం. దాదాపు 6 లక్షల మంది ఇళు కట్టుకునే స్థోమత లేక నిలిపేశారు. వీటిని పూర్తి చేసేందుకు మేం సహకరిస్తాం. ఈ నిర్ణయంతో 3.73 లక్షల మంది బీసీలకు, 1.57 ఎస్సీలకు, 46 వేల మంది ఎస్టీలకు, 22 వేల మంది గిరిజనులకు మేలు జరుగుతుంది. ఈ అదనపు సాయం వల్ల ప్రభుత్వానికి రూ.3,220 కోట్ల ఖర్చవుతుంది. ఇంటి నిర్మాణాలు చేపట్టడంతోపాటు... తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ, రోడ్లు, గ్యాస్ కనెక్షన్, సోలార్ విద్యుత్, ఇంటర్నెట్ వంటి సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటాం."అని ముఖ్యమంత్రి తెలిపారు. 2029 నాటికి స్వర్ణాంధ్ర సాకారం దిశగా అడుగులు వేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొలుసు పార్థసారథి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, బీసీ జనార్దన్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు

## యుద్ధ ప్రాతిపదికన పనులు చేయాల్సిందే..

-మొదటిపేజీ తరువాయి

అధికారులను ఆదేశించారు. యుద్ధ ప్రాతిపదికన టన్నెల్ డివాటరింగ్ పనులు పూర్తి చేయమని ఆదేశించినా పూర్తి కాకపోవడం పై అధికారులు, ఏజెన్సీపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. పూర్తి చేయాలనే లక్ష్యం ప్రభుత్వానికి ఉంటే సరిపోదని.. ఏజెన్సీలకు, అధికారులకు కూడా ఉండాలన్నారు. 2026 కల్లా వెలిగొండ పూర్తి చెయ్యాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యానికి అనుగుణంగా పనులు చేయడంపై నిర్లక్ష్యం వహిస్తే తీవ్రమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లక్ష్యం మేరకు వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తి చేసేలా చంద్రబాబు ఆదేశాలతో నిరంతరం పర్యవేక్షణ చేస్తానని మంత్రి చెప్పారు. వెంటనే టన్నెల్స్‌లో లైనింగ్, బెంచింగ్ పనులు ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులు, ఏజెన్సీకి మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశాలు జారీ చేశారు.

## వైఎస్ జగన్ బ్యాక్ స్టెప్...

**విజయవాడ :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ సీబీఐ కోర్టు ఎదుట వ్యక్తిగతంగా హాజరయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. వ్యక్తిగత మినహాయింపు కోరుతూ జగన్ సీబీఐ కోర్టులో పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో నాంపల్లి సీబీఐ కోర్టు వైఎస్ జగన్ పిటిషన్ విచారించి.. కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐను ఆదేశించింది. అయితే జగన్ అభ్యర్థనపై సీబీఐ అభ్యంతరం తెలపటంతో వైఎస్ జగన్ కోర్టు ఎదుట హాజరు కానున్నట్లు సమాచారం. ఆయన తరుఫు న్యాయవాదులు వారం రోజులు సమయం కోరగా.. నవంబర్ 21వ తేదీ వరకూ సీబీఐ కోర్టు సమయం ఇచ్చింది.మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సీబీఐ కోర్టు ముందు వ్యక్తిగతంగా హాజరు కానున్నారు. నవంబర్ 21లోగా నాంపల్లిలోని సీబీఐ కోర్టులో వైఎస్ జగన్ వ్యక్తిగతంగా హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ మేరకు వైఎస్ జగన్ సీబీఐ కోర్టుకు తెలియజేశారు. వైఎస్ జగన్ ఇటీవల యూరప్ పర్యటనకు వెళ్లిన సంగతి తెలిసిందే. అయితే యూరప్ పర్యటన పూర్తై వచ్చిన తర్వాత నవంబర్ 14వ తేదీలోగా కోర్టు ఎదుట వ్యక్తిగతంగా హాజరు కావాలని సీబీఐ కోర్టు వైఎస్ జగన్‌ను ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే వ్యక్తిగత హాజరు మినహాయింపు ఇవ్వాలంటూ వైఎస్ జగన్ కోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన సీబీఐ కోర్టు.. కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐను ఆదేశించింది. అయితే వైఎస్ జగన్ అభ్యర్థనపై సీబీఐ అభ్యంతరం తెలుపుతూ కౌంటర్ దాఖలు చేసింది.దీంతో కోర్టు ఎదుట వ్యక్తిగతంగా హాజరయ్యేందుకు వారం రోజులు సమయం ఇవ్వాలని వైఎస్ జగన్ తరుఫున ఆయన న్యాయవాదులు కోర్టును కోరారు. దీంతో నవంబర్ 21 వరకు సమయం ఇస్తూ సీబీఐ కోర్టు నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో ఆలోపు వైఎస్ జగన్ నాంపల్లి సీబీఐ కోర్టులో హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు అక్టోబర్ నెలలో వైఎస్ జగన్ లండన్ పర్యటనకు వెళ్లారు. లండన్ పర్యటనకు అనుమతి ఇవ్వాలంటూ అంతకుముందే సీబీఐ కోర్టును కోరారు. ఈ వినతిని పరిశీలించిన సీబీఐ కోర్టు.. షరతులతో జగన్ లండన్ పర్యటనకు అనుమతి ఇచ్చింది. పర్యటన పూర్తైన తర్వాత నవంబర్14వ తేదీలోగా వ్యక్తిగతంగా కోర్టు ఎదుట హాజరు కావాలని స్పష్టం చేసింది.అయితే లండన్ పర్యటన నుంచి వచ్చిన అనంతరం వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు కోరుతూ జగన్ కోర్టులో పిటిషన్ వేశారు. తాను కోర్టుకు హాజరయ్యేందుకు ప్రభుత్వం ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేయాల్సి వస్తుందని.. ఇది ప్రభుత్వ యంత్రాంగానికి

## ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ

# వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమ ర్యాలీ

**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 12:** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమ ర్యాలీ విజయవంతంగా నిర్వహించబడింది. పార్టీ అధ్యక్షులు శ్రీ వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమ ర్యాలీ రామచంద్రపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీ పిల్లి సూర్య ప్రకాష్ నేతృత్వంలో ఘనంగా నిర్వహించబడింది. డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం నుండి ఆర్.డి.ఓ కార్యాలయం వరకు ర్యాలీగా సాగి, అనంతరం ఆర్.డి.ఓ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ పిల్లి సూర్య ప్రకాష్ మాట్లాడుతూ... 17 మెడికల్ కాలేజీలను సాధించిన వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయానికి తూట్లు పొడవాలనే ప్రయత్నాన్ని ఖండిస్తూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే



ఉపసంహరించుకోవాలని మీడియా ముందు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి వనుం సుబ్బారావు, రామచంద్రపురం పట్టణ చైర్పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, ఎంపీపీలు అంబటి భవాని, మాత భారతి మురళి, మండల కన్వీనర్లు పోలినాటి వరప్రసాద్, పెట్టా శ్రీనివాస్ పిల్లి కృష్ణమూర్తి, పట్టణ కన్వీనర్ గాదంశెట్టి శ్రీధర్, రాష్ట్ర మాజీ



ఐ.డి.సి. డైరెక్టర్ వాసంశెట్టి శ్యామ్,జిల్లా అధికార ప్రతినిధి పెమ్మిరెడ్డి మురళి మరియు కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, వైయస్ ఎంపీపీలు అనుబంధ విభాగ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

## అనపర్తిలో వైయస్ఆర్‌సీపీ ప్రజా ఉద్యమం

# -మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 12:** అనపర్తి నియోజకవర్గంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమం ఘనంగా ప్రారంభమైంది.
ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ర్యాలీకి ప్రజలు భారీగా తరలివచ్చారు. అనపర్తి వైయస్ఆర్‌సీపీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ "మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ రద్దు చెయ్యాలి!" అంటూ నినాదాలతో మార్మోగింది. గత 18 నెలల్లో 2.5 లక్షల కోట్ల అప్పులు చేసిన కూటమి ప్రభుత్వం, ప్రజలకు ఉపయోగకరమైన ప్రభుత్వ వైద్య కళాశాలల అభివృద్ధికి ?5



వేల కోట్లు కూడా కేటాయించలేకపోవడం దారుణమని ర్యాలీలో పాల్గొన్న ప్రజలు విమర్శించారు. అక్టోబర్ 10 నుంచి ఊరూరా రచ్చబండ కార్యక్రమాలు నిర్వహిస్తూ, చంద్రబాబు సర్కార్ వైఫల్యాలను ప్రజలకు వైయస్ఆర్‌సీపీ శ్రేణులు వివరిస్తున్నారు. కోటి సంతకాల సేకరణ ఉద్యమానికి వస్తున్న




అపూర్వ ప్రజా స్పందన చూసి బాబు సర్కారులో వణుకు మొదలైందని వైయస్ఆర్‌సీపీ శ్రేణులు పేర్కొన్నారు. అనపర్తి నియోజకవర్గ ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని వైయస్ఆర్‌సీపీ ప్రజా ఉద్యమానికి విశేష మద్దతు తెలుపుతున్నారు.

## ధర్మవరం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల కు కుర్చీలు అందజేత



**అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 12:** ధర్మవరం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల కు దాత ప్రముఖ సన్ ఫీస్ట్ కంపెనీ ప్రతినిధి కె. సూర్య నారాయణ 15 కుర్చీలను తన వంతు సాయం గా బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎమ్. వనిత వాణి కి అందజేశారు. ఈ కార్యక్రమం లో కళాశాల అభివృద్ధి కమిటీ తరుపున బండి వేణుగోపాల్, అధ్యాపక సిబ్బంది సునీత, మునుస్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు. బాలికలు అందరూ బాగా చదువుకుని ధర్మవరం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల కు మంచి పేరు తేవాలని దాత సూర్య నారాయణ పేర్కొన్నారు.వీరికి కళాశాల ప్రిన్సిపాల్ ఎమ్. వనిత వాణి కృతజ్ఞతలు తెలియజేసారు.

## రాప్తాడులో అన్న క్యాంటీన్ ప్రారంభిస్తాం





- మిగిలిన 10శాతం పనులు త్వరగా పూర్తి చేయాలన్న పరిటాల సునీత
- అన్న క్యాంటీన్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే
- పేదలు ఆకలితో ఉండకూడదన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్న సునీత

**అంకుశం న్యూస్ అనంతపురం నవంబరు 12:** కేవలం ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనం అందించాలన్న ఉద్దేశంతో చేపట్టిన అన్న క్యాంటీన్ పనులు రాప్తాడు మండల కేంద్రంలో శర వేగంగా సాగుతున్నాయి. ఈ పనులను ఎమ్మెల్యే పరిటాల సునీత బుధవారం సాయంత్రం పరిశీలించారు. ఇప్పటివరకు ఎంత మేర పనులు పూర్తయ్యాయన్నది అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ నాణ్యతను కూడా పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం పక్కన నూతనంగా 50 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను కూడా పరిశీలించారు. పనులు నాణ్యతగా చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ రాప్తాడు మండల కేంద్రంలో పేదలకు, కూలీలకు ఉపయోగపడే విధంగా అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలన్నది మొదటి నుంచి అనుకుంటున్నట్లు చెప్పారు. అడిగిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి అన్న క్యాంటీన్ మంజూరు చేశారన్నారు. 61 లక్షల రూపాయలతో ఈ క్యాంటీన్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. జులై 4వ తేదీన పనులు ప్రారంభించామని... ఇప్పటికే 90 శాతం మేర పనులు పూర్తయినట్లు చెప్పారు. మిగిలిన 10 శాతం కూడా వేగంగా చేయాలని ఆదేశించామన్నారు. త్వరలోనే అన్న క్యాంటీన్ ప్రారంభిస్తామన్నారు. పేదలు ఆకలితో ఉండకూడదన్న ఉద్దేశంతోనే ఈ క్యాంటీన్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. రాప్తాడు మండల కేంద్రానికి ప్రతిరోజు వందలాది మంది కూలీలు కూడా వచ్చి వెళుతుంటారని.. వారికి కూడా ఉపయోగపడే విధంగా క్యాంటీన్ ఉంటుందన్నారు. గత ప్రభుత్వంలో పేదలకు అన్నం పెట్టే ఈ క్యాంటీన్లను కూడా మూసివేసారని.. అందుకే వారికి ప్రజలు అమ్మ తగిన బుద్ధి చెప్పారని ఎమ్మెల్యే సునీత అన్నారు....

# పేదల సొంతింటి కల నెరవేర్చుతాం

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- కొత్తగా 2,357 ఇళ్లకు భూమి పూజ
- ఇంటి నిర్మాణానికి రూ.2.50 లక్షల ఆర్థిక సాయం
- సొంత స్థలం ఉన్నవారు ఈ నెల 30లోగా దరఖాస్తు చేసుకోండి : మంత్రి

**అంకుశం ప్రతినిధిపెనుకొండ /శ్రీసత్యసాయి : నవంబర్ 12**

రాజకీయాలకతీతంగా, కక్షసాధింపులకు తావులేకుండా పేదల సొంతింటి కల నెరవేర్చడమే తమ బాధ్యతని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. పెనుకొండ పట్టణంలో 1500 ఇళ్ల కొత్త ఇళ్లు నిర్మించనున్నామని, ఇందులో భాగంగా 90 ఇళ్లకు భూమి పూజ చేసినట్లు వెల్లడించారు. పెనుకొండ మున్సిపాలిటీ పరిధిలో అర్బన్ కాలనీ కుమ్మరి ఆనందమ్మ నూతన ఇంటి నిర్మాణానికి మంత్రి సవిత బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి సవిత మాట్లాడుతూ, ఎన్నికల హామీల్లో భాగంగా మరో హామీని కూటమి నెరవేర్చుతోందన్నారు. అందరికీ అవాసం పథకంలో భాగంగా రాష్ట్రంలోని సొంత ఇళ్లు లేని పేదలకు ఇళ్లు కట్టించి ఇస్తామని ఎకల్లో హామీ ఇచ్చిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఆ హామీని నిలబెట్టుకుంటూ... పేదల సొంతింటి కలను నెరవేర్చుతున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బుధవారం ఒకేసారి 3,00,192 గృహ ప్రవేశాలు



చేయిస్తున్నామన్నారు. అధికారంలోకి వచ్చిన 17 నెలల్లో ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-బీఎల్సీ పథకంలో 28,034 ఇళ్లు, పీఎంఏవై గ్రామీణ్ కింద 65,292 ఇళ్లు, పీఎంఏవై జన్మన్ పథకం కింద మరో 6,866 ఇళ్లను పూర్తి చేశామన్నారు. పేదలకు గూడు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని మంత్రి సవిత తెలిపారు. 2014-19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వం వివిధ విభాగాల్లో ఎనిమిది లక్షల ఇళ్లు నిర్మించిందన్నారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన 17 నెలల కాలంలోనే మూడు లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేశామన్నారు.

**ఈ నెల 30లోగా దరఖాస్తు చేసుకోండి...**

ప్రస్తుతం పూర్తి చేసిన ఈ ఇళ్లనే కాకుండా త్వరలో మరిన్ని ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా 8,086 ఇళ్లలో



సామూహిక గృహ ప్రవేశాలు చేస్తున్నట్లు వెల్లడించారు. పెనుకొండలో 147 ఇళ్లు పూర్తయ్యాయన్నారు. త్వరలో మరో 3,947 ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. సొంత స్థలం ఉన్న ఇంటి నిర్మాణం కోసం ఈ నెల 30లోగా దరఖాస్తులు చేసుకోవాలని మంత్రి తెలిపారు.

**కొత్తగా 2,357 ఇళ్లకు భూమి పూజ**

ఇళ్ల స్థలాలు లేని పేదలకు గ్రామీ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇస్తున్నట్లు మంత్రి సవిత తెలిపారు. కొత్తగా 2,357 ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ చేశామన్నారు. పెనుకొండ పట్టణంలో మొదటి విడతగా 1500 ఇళ్ల కొత్త నిర్మాణాలు చేపట్టామని, అందులో 90 ఇళ్లకు భూమి పూజ చేశామని తెలిపారు. రూ.2.50 లక్షలతో ఇంటి నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆనందరావు, సగర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ గారు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ఈ నెల 19వ తేదీన పుట్టపర్తికి పీఎం మోదీ రాక: ఏపీ సీఎం చంద్రబాబు వెల్లడి



**అమరావతి** :ఏపీలోని సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 19న పీఎం మోదీ పుట్టపర్తికి రానున్నారని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. అలాగే 22న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము వస్తారన్నారు. ఈ నేపథ్యంలో పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.మంత్రుల కమిటీ అన్ని ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించాలని సూచించారు కాగా 65 ప్రత్యేక రైళ్లతో పాటు ఈనెల 13 నుంచి డిసెంబర్ 1 వరకు 682 రైళ్లు పుట్టపర్తికి రైల్వే శాఖ నడుపనుందని అధికారులు వివరించారు.

## వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి ని కలిసిన ధర్మవరం వై సి పి నేత చిగిచెర్ల ప్రభాకర రెడ్డి



**అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 12:** తాడేపల్లిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మరియూ మాజీ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిన. సత్యసాయి జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ, ధర్మవరం వైస్సార్సీపీ సీనియర్ నాయకుడు లిచిగిచెర్ల ప్రభాకర్ రెడ్డి తదితరులు వున్నారు.

## రైతులందరూ డ్రిప్ పరికరాలను సక్రమంగా వినియోగించాలిలి

- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్





**అంకుశం న్యూస్ అనంతపురం, నవంబర్ 12 :** అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో రైతులందరూ డ్రిప్ పరికరాలను సక్రమంగా వినియోగించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. బుధవారం గుత్తి మండలంలోని కరిడికొండ, ఊబిచెర్ల గ్రామాల్లోని చీనీ, బంతి పూల, మరియు దానిమ్మ తోటలను సందర్శించి, రైతులతో ముచ్చటించి, ఆయా ఉద్యాన పంటలలోని సాధక బాధలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులందరూ డ్రిప్ పరికరాలను సక్రమంగా వినియోగించాలని మరియు రైతులు డ్రిప్ ద్వారా నీటిలో కరిగే ఎరువులను వినియోగించేలా శిక్షణ ఇవ్వాలని ఏపిఎంఐపి పిడిని ఆదేశించారు. చీని పంటలో కొత్త రకాలను ప్రోత్సహించే కార్యక్రమాలు చేయాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఉమాదేవి, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, తహసీల్దార్ పుణ్యవతి, తదితరులు పాల్గొన్నారు.లిఅనంతరం గుత్తి కోటలోని బ్రిటిష్ సమాధులను, దత్త మండలాల కలెక్టర్ మన్రో సమాధిని జిల్లా కలెక్టర్ సందర్శించారు. గుత్తి కోటకు రోడ్డు మార్గాన్ని మ్యాప్ ద్వారా పరిశీలించి తక్కువ ఖర్చుతో పురాతన కట్టడాలకు ఇబ్బంది కలగకుండా రోడ్డు వేసేలా ప్రణాళికను రూపొందించాలని పురావస్తు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణమే నా లక్ష్యం౦

- మంత్రి సత్యకుమార్ యాదవ్



**అంకుశం న్యూస్ ధర్మవరం, నవంబర్ 12:** ధర్మవరం నియోజకవర్గంలోని ప్రతి విద్యార్థి ఉద్యోగం సాధించేలా కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గారు అన్నారు. విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి అనుగుణంగా వివిధ శిక్షణా కార్యక్రమాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఆయన పేర్కొన్నారు. గత నెల సెప్టెంబర్ 16వ తేదీన సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో, గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ సహకారంతో ధర్మవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "శిక్షణ అర్హత పరీక్ష" నిర్వహించబడింది. ఈ పరీక్షకు మొత్తం 120 మంది విద్యార్థులు హాజరయ్యారు. వారిలో ప్రతిభ ఆధారంగా ఎంపికైన 12 మంది విద్యార్థులు గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్‌లో ఉచితంగా శిక్షణ పొందే అవకాశం కల్పించబడింది. ఎంపికైన విద్యార్థులను ప్రత్యేక బస్సులో విజయవంతమైన శిక్షణ కోసం పంపించే కార్యక్రమం బుధవారం ధర్మవరం ఎన్డీఏ కార్యాలయం నందు జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గారు హాజరై, విద్యార్థులను ప్రత్యేక బస్సు ద్వారా స్వయంగా జండా ఊపి పంపించారు.
ఈ సందర్భంలో మంత్రి మాట్లాడుతూ.... "ధర్మవరం నియోజకవర్గంలోని ప్రతి విద్యార్థి ఉద్యోగం పొందే స్థాయికి ఎదగడం మన అందరి బాధ్యత. చదువుతో పాటు ఉద్యోగానికి దారితీసే శిక్షణలు చాలా అవసరం. ఈ కోచింగ్ సెంటర్‌లో శిక్షణ పొందే విద్యార్థులు భవిష్యత్తులో ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాల్లో ఉత్తమ స్థాయిలో నిలవాలని ఆశిస్తున్నాను," అని అన్నాకార్యక్రమంలో సంస్కృతి సేవా సమితి కార్యదర్శి ఒంటేరు శ్రీనివాస్ రెడ్డి, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## బేల్దారు కుటుంబానికి ఆర్థిక సహాయం!



**అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 12:** ధర్మవరం సాయి నగర్ కు చెందిన పుల్లయ్య పని నిమిత్తం ఎగుపల్లికి బేల్దారు పనికి వెళ్లి అక్కడే గుండెపోటు రావడంతో మరణించాడు విషయం తెలుసుకున్న తారక్ చేయుత ట్రస్ట్ సంధా రాఘవ గారికి విషయం తెలియజేయడంతో ఆయన సహకారం తో రూ 10,000 రూపాయలు సహాయం చేయడం జరిగినది.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణతో పేదవాడికి వైద్యం దూరం

- చంద్రబాబు మోసాలను ఎండగడతాం
- కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి మాజీ ఎమ్మెల్యే
- ధర్మవరం లో వై ఎస్ ఆర్ ర్యాలీ విజయవంతం!






**అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 12:** మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణతో చంద్రబాబు నాయుడు వైద్యం పేదవాడికి దూరం చేస్తున్నారని ఇది దుర్మార్గమైన చర్య అని చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా అన్ని సంస్థలు ప్రైవేటీకరణ పేరుతో తన అనుచరులకు దోచిపెట్టడం ఒక సాంప్రదాయంగా మారిందని ధర్మవరం మాజీ శాసనసభ్యులు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఆరోపించారు చంద్రబాబు అరాచకాలను అడ్డుకుంటామని ప్రజలను చైతన్యవంతులు చేయడమే లక్ష్యంగా ముందుకు పోతున్నామని వెంకటరామిరెడ్డి అన్నారు ఇప్పటికే వైసీపీ శ్రేణులు అన్నింటికీ సిద్ధమై ముందుకు కదులుతున్నారని అనేక అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్న విషయం తెలిసిందే అని వేటికీ మేము భయపడమని పోరాటం చేస్తూనే ఉంటామని కేతిరెడ్డి వెంకట్రాంరెడ్డి హెచ్చరించారు అరాచకాలు దౌర్జన్యాలు ఎక్కువ కాలం నిలవని కాలం గతంలో అనేకసార్లు నిరూపించిందని మీ దౌర్జన్యాలు పోరాడడానికి మేము ఎప్పుడు సిద్ధంగా ఉంటామని పేదవాడి జోలికి వస్తే చూస్తూ ఊరుకునే సమస్య లేదని మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఉద్యమం ప్రభుత్వం మెడలు వంచేంతవరకు కొనసాగుతుందని ప్రతి ఒక్కరూ ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని పార్టీలకతీతంగా అందరూ కలిసి రావాలని కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి పిలుపునిచ్చారు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా - వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ప్రజా ఉద్యమ ర్యాలీ గౌరవ పార్టీ అధ్యక్షులు శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ..2019-24 మధ్య వైయస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం స్థాపించిన కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం ప్రైవేట్ సంస్థలకు అప్పగించాలనే ప్రయత్నాలకు వ్యతిరేకంగా, ప్రజా ఆరోగ్య వ్యవస్థను కాపాడే ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించవలసిందిగా నిర్ణయించబడింది. ఈ నేపథ్యంలో బుధవారం ధర్మవరం నియోజకవర్గ కేంద్రంలో భారీ ప్రజా ఉద్యమ ర్యాలీ నిర్వహించి ఆర్డీవో కార్యాలయం బహిరంగ ప్రదేశంలో ప్రసంగించి అనంతరం వినతి పత్రం అందజేసిన కేతిరెడ్డి.వెంకట రామిరెడ్డి

# పేదలందరి సొంత ఇంటి కల నెరవేరుస్తాం.

## బిరాయదుర్గంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు.





**అంకుశం న్యూస్ రాయదుర్గం నవంబర్ 12:** పేదలందరి సొంత ఇంటి కలను 2029 నాటికి నెరవేరుస్తామని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హామీ ఇచ్చారు. రాయదుర్గం పట్టణంలో పక్కా ఇంటిని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేదల సొంత ఇంటి ప్రవేశాలను ఒక పండుగ వాతావరణంలో చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. 2014బి19లో తెలుగుదేశం ప్రభుత్వం రాయదుర్గం నియోజకవర్గం వ్యాప్తంగా 13,311 పక్కా ఇళ్లతో పాటు టిడికో కింద మరో 1791 బహుళ అంతస్తుల గృహాలను మంజూరు చేసిందన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. ఒక సెంటు స్థలంలో ఇల్లు నిర్మిస్తామనే హామీతో భారీ అవినీతి, అక్రమాలకు పాల్పడిందని ఆరోపించారు. వైకాపా నేతలు రైతుల నుంచి కారు చౌకగా భూములు సేకరించి ప్రభుత్వానికి కోట్ల రూపాయలకు విక్రయించి సొమ్ము చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క రాయదుర్గం నియోజకవర్గంలో రూ.3 కోట్లకు పైగా అవినీతి జరిగిందని ఆధారాలతో సహా తాము నిరూపించామన్నారు. పేదల గృహ నిర్మాణ పథకాన్ని వైకాపా ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందన్నారు. 2024లో చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పేదల్లో ఆశలు మళ్లీ చిగురించాయన్నారు. తమ సొంత ఇంటి కల చంద్రబాబు తప్పక నెరవేరుస్తారన్న నమ్మకం, విశ్వాసం పెరిగిందన్నారు. ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా చంద్రబాబు నాయకత్వంలోని ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలో రాయదుర్గం నియోజకవర్గంలో 773 ఇండ్లు పూర్తి చేశామన్నారు. నేడు పండుగ వాతావరణం లో వాటిని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి పేదవారికి సొంత ఇల్లు నిర్మించి ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయం అన్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి ఆనాడు రూ.6 వేలతో ప్రారంభించగా, నేడు పట్టణ ప్రాంతాల్లో రూ.2.5 లక్షలతో పక్కా ఇంటి నిర్మాణం చేపట్టడం జరుగుతోందన్నారు. ఈఏడాది రాయదుర్గం పట్టణంలో 321 ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. వీటితోపాటు అసంపూర్తిగా ఉన్న టిడ్కో ఇల్లు కూడా పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేస్తా మన్నారు. 2029 నాటికి నియోజకవర్గ పరిధిలో పేదలందరికీ పక్కా ఇంటి నిర్మాణాలు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, ఎల్లప్ప, రావుత్ రాజశేజర్, పురుషోత్తం, ట%శీ%కశాల హనుమంతు, బండి భారతి, ప్రశాంతి,బుదురు తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాల పిపిపి విధానాన్ని రద్దు చేయాలి





- పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ 6400 కోట్లు విడుదల చేయాలి
- హాస్టల్ విద్యార్థులను జైలు ఖైదీల కంటే ఘోరంగా చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- వేలాదిమంది విద్యార్థులతో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అనంతపురంలో బస్సుజాత ముగింపు సభ
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శిఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య



**అంకుశం న్యూస్ అనంతపురం అర్బన్:: నవంబర్ 12:** విద్యారంగ సమస్యల పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఇచ్చాపురం నుంచి అనంతపురం వరకు 23 రోజులపాటు బస్సుజాత నిర్వహించి ఈరోజు అనంతపురం నగరంలో సప్తగిరి సర్కిల్ నందు వేలాదిమంది విద్యార్థులతో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి అధ్యక్షతన భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగింది ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ ఉపాధ్యక్షులు ఈశ్వరయ్య జాతీయ కార్యదర్శి శివారెడ్డి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వలరాజు బందెల నాసర్ జి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ విద్యార్థులకు అనేక హామీలు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించి అవి అమలు పరచడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని పేర్కొన్నారు. విద్యను పేద విద్యార్థులకు అందని ద్రాక్ష లాగా విద్యను ప్రైవేట్ కార్పొరేట్ యజమానులకు రాష్ట్ర ప్రభుత్వం అప్పజెప్తోందని మండిపడ్డారు. మెడికల్ కళాశాల పిపిపి విధానాన్ని తీసుకువచ్చి పేద మధ్యప్రగతి విద్యార్థులకు వైద్య విద్యను అందని ద్రాక్షల చేస్తుందని పేర్కొన్నారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు 6400 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయక ఈ రాష్ట్రంలో విద్యార్థులకు ఉద్యోగాలు వచ్చిన సర్టిఫికెట్లు లేక జొమాటో స్విగ్గి రాపిడో లాంటి పనులు చేసుకుంటూ విద్యార్థులు నిరుద్యోగులుగా తయారయ్యారని తెలిపారు. ప్రభుత్వ హాస్టల విద్యార్థుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం కూడా కట్టకుండా హాస్టల్ విద్యార్థుల కంటే జైలు ఖైదీల కే మౌలిక వసతులు కానీ నాణ్యమైన ఆహారం గానీ అందిస్తున్నారని పేద మధ్యతరగతి హాస్టల్ విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని మండిపడ్డారు. హాస్టల్ విద్యార్థులకు రోజుకు 53 రూపాయల బడ్జెట్ కేటాయిస్తూ జైల్లో ఉంటున్న ఖైదీలకు రోజుకు 150 రూపాయలకు పైగా బడ్జెట్ కేటాయిస్తున్నారని తెలిపారు. ప్రతి మండలంలో నియోజకవర్గంలో జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు విద్యా రంగంలో ఉన్నటువంటి సమస్యల పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు సమరసిర పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు.. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న విద్యార్థి వ్యతిరేక నిర్ణయాలపై విద్యార్థులకు రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు పది రోజుల్లోపు విద్యార్థులకు ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ చలపతి మస్తాన్ ఫణీంద్ర నాగభూషణం సాయి సాబీర్ రవికుమార్ ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు నారాయణస్వామి మల్లికార్జున రాజారెడ్డి నాయకులు హనుమంతు ఆంజనేయులు వెంకట నాయక్ నరసింహ మంజునాథ్ చందు ఉమా మహేష్ మౌలిక హారిక రాధా జ్యోతి నాని సాయి సుమన్ తదితరులు పాల్గొన్నారులి

## ఎస్వీబీసీ నిర్వహణపై టిటిడి ఈవో సమీక్ష



**అంకుశం న్యూస్ తిరుపతి నవంబర్ 12:** శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులకు మరింత నాణ్యంగా ప్రసారాలు అందించేందుకు, ఉద్యోగులు ప్రణాళికాబద్ధంగా విధులు నిర్వహించేందుకు, పాలన పారదర్శకంగా ఉండేలా, వ్యవస్థలను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టినట్లు టిటిడి ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్ తెలిపారు. టిటిడి పరిపాలనా భవనంలోని ఈవో ఛాంబర్ లో జరిగిన ఎస్వీబీసీ బోర్డు మీటింగ్ లో సంబంధిత అధికారులతో బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, ఎస్వీబీసీలోని మానవ వనరులు, ఆర్థిక వ్యవహారాలు, ఉత్పత్తి, సరఫరా, నిల్వలు తదితర విభాగాల అంశాలను ఒకే సమగ్ర సాఫ్ట్ వేర్ వ్యవస్థలో సమన్వయం చేసేందుకు సంస్థ వనరుల సమగ్ర ప్రణాళికా వ్యవస్థను (ఎంటర్ ప్రైజ్ రిసోర్స్ ప్లానింగ్) తీసుకురావాలని సూచించారు. అంతేకాక, ఇప్పటి వరకు ఎస్వీబీసీలో ఫైల్స్ ను భౌతికంగా తీసుకువచ్చి రోజువారి, నెలవారీ కార్యక్రమాలకు సంబంధించి అనుమతులు తీసుకుంటున్నారని, ఇకపై తదితర అంశాలను ఈ - ఆఫీస్ ద్వారా నిర్వహించే ప్రక్రియను చేపట్టాలన్నారు. ఈ - ఆఫీస్ ద్వారా సాంకేతికత సేవలను సంస్థలో అమలు చేయడం ద్వారా రికార్డులను పటిష్టంగా, వ్యవస్థలు నిర్మాణాత్మకంగా మార్చవచ్చన్నారు. ఎస్వీబీసీలో ఆర్థిక అంశాలను ఎప్పటికప్పుడు అంచనా వేసేందుకు ప్రభుత్వం నుండి లేదా అటానమస్ సంస్థ నుండి ప్రత్యేకంగా అకౌంట్స్ ఆఫీసర్ ను నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీబీసీ ఇంఛార్జ్ సీఈవో డి. ఫణికుమార్ నాయుడు, ఎఫ్ఏ అండ్ సీఏవో ఓ. బాలాజీ తదితర అధికారులు పాల్గొన్నారు.

## గుత్తిలో సామూహిక గృహప్రవేశాలకు శ్రీకారం..

- : గుత్తి పరిధిలోని నెమతాబాద్ హౌసింగ్ లేఔట్ లో గృహాలను ప్రారంభించిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, తదితరులు..





**అంకుశం న్యూస్అనంతపురం, నవంబర్ 12 :** అనంతపురం జిల్లా గుత్తి నియోజకవర్గం లోనిలిగుత్తి పట్టణ పరిధిలోని నెమతాబాద్ హౌసింగ్ లేఔట్ లో 3 లక్షల ఇళ్ల గృహప్రవేశ జిల్లా స్థాయి కార్యక్రమంలో భాగంగా పండుగ వాతావరణంలో సామూహిక గృహప్రవేశాలకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, తదితరులు పాల్గొని సామూహికంగా లబ్ధిదారులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ఇళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఇంటి తాళంచెవిలను అందజేశారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, తదితరులు లబ్ధిదారుల ఇళ్ల ముందు మొక్కలు నాటారు

- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఒకటిన్నర సంవత్సరంలో 3 లక్షల ఇళ్లులు పూర్తి చేసుకోవడం జరిగిందని, జిల్లాలో 9,954 ఇళ్లను పూర్తి చేయడం జరిగిందని, ఈరోజు ఇంటింటికి గృహప్రవేశాల కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఇవేకాకుండా చాలా ఇళ్లు రకరకాల దశల్లో ఉన్నాయని, ఇళ్లు పూర్తి చేసుకునేందుకు రాబోయే 3, 4 నెలలు అవకాశం ఉందని, 2026 మార్చిలోపు ఇప్పటికే మంజూరైన ఇళ్లు అన్ని పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. దాని తర్వాత కేంద్ర ప్రభుత్వం నుంచి నూతన పథకం అమలు అవుతుందన్నారు. ఇంతకుముందు పిఎంఏవై 1.0 కింద హౌసింగ్ సంబంధించిన పథకం అమలులో ఉందని, వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి రెండవ స్కీమ్ కి వెళ్తున్నామని, కాబట్టి ఇప్పటికే మంజూరులు తీసుకున్న ఇళ్లన్నీ మూడు నాలుగు నెలల్లో పూర్తి చేయాలని, వీలైనంతవరకు ప్రత్యేక దృష్టి సారించి జిల్లాలో మిగిలిన ఇళ్లన్నీ పూర్తి చేయాలన్నారు. తర్వాత నూతన పథకంలో కొత్త వాళ్లకి పిఎంఏవై అర్బన్ కింద, ఆవాస్ 1, ఆవాస్ ప్లస్ సర్వేలో భాగంగా అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. ఎవరికైతే స్థలం ఉండి ఇల్లు లేని పరిస్థితి ఉంటే వివరాలతో ఆన్లైన్ లో దరఖాస్తు చేయాలని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేసే అవకాశాలు ఉన్నాయన్నారు. అహుడా, అర్బన్ డెవలప్మెంట్ కింద అర్బన్ ఏరియాలో నిధులు వచ్చేలా ప్రయత్నం చేస్తామన్నారు. ఇళ్ళు తీసుకున్న లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.
- ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్ మాట్లాడుతూ పేదలకు పండుగ వాతావరణంలో ఇళ్లను కట్టించి అందించారని, సీఎం చంద్రబాబు నాయుడు పేదలకు ఇళ్లు కట్టించాలనే లక్ష్యంతో పని చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను 90 శాతంపైగా హామీలను అమలు చేశారన్నారు.
- ఈ కార్యక్రమంలో గుంతకల్ ఆర్డీఓ ఏబీవీఎస్బి శ్రీనివాస్, మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కలచెరువు ప్రతాప్, డాక్టర్ హిమబిందు, హౌసింగ్ పీడీ శైలజ, డిఎల్డిఓ విజయలక్ష్మి, తహసీల్దార్ పుణ్యవతి, హౌసింగ్ డిఈ షాషావలి, మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా, ఏఈ సూర్యనారాయణ, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


## - ఇమామ్, మౌజన్ ల గౌరవ వేతనాల కోసం

- రూ.90 కోట్లు మంజూరు.
- రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందని మరోసారి నిరూపించింది.
- ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్



**అంకుశం ప్రతినిధి అమరావతి, నవంబర్ 12:** రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందని మరోసారి నిరూపించిందని ఏపీ వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సర బడ్జెట్లో తొంభై కోట్లు విడుదల చేస్తూ, ఇమామ్, మౌజన్ లకు నెలకు రూ.15,000 చొప్పున గౌరవ వేతనాలు చెల్లించేందుకు ఆమోదం తెలిపింది. ప్రభుత్వ నిర్ణయం పై హర్షం వ్యక్తం చేస్తూ ఆయన ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం 2024 ఏప్రిల్, మే, జూన్ నెలలతోపాటు 2025 జనవరి నుండి సెప్టెంబర్ వరకు గౌరవ వేతనాలు మంజూరు చేసిందని ఆయన పేర్కొన్నారు. సమాజంలో సద్భావన, ఆధ్యాత్మిక, విలువలను నిలబెట్టడానికి కృషి చేస్తున్న రాష్ట్రంలోని వేలాది ఇమామ్లు, మౌజన్ లకు ఇది ఎంతో ఉపశమనం కలిగించే చర్యగా ఆయన అభివర్ణించారు. మైనార్టీలపై చిత్తశుద్ధి చూపిన చంద్రబాబు నాయుడుకు ముస్లిం సమాజం కృతజ్ఞతలు తెలియజేస్తుందని అన్నారు. అలాగే, ప్రభుత్వం విడుదల చేసిన నిధులు ప్రతి అర్హుడి చేతికి సకాలంలో చేరేలా వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకుంటున్నారని, సమాజ అభివృద్ధి కోసం ప్రతి సామాజిక వర్గాన్ని సమానంగా చూసే నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. చంద్రబాబు దూర దృష్టి పరిపాలన నైపుణ్యం సమానత్వ నిబద్ధత వల్లే మైనారిటీల అభివృద్ధి జరుగుతుందని మైనారిటీల పథకాలు కొత్త దిశగా సాగుతున్నాయని అన్నారు. మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఇమామ్, మౌజ్జిన్ మన ప్రభుత్వం పట్ల విశ్వాసంతో ముందుకు సాగాలని కోరారు.

## పెదపూడిలో శ్రీ గౌరీ శంకరుల ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి.



**కాకినాడ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 12:** పెదపూడి మండలం పెదపూడి లో శ్రీ గౌరీ శంకరుల ఆలయంలో ఉత్సవ మహోత్సవం, సంబరం సందర్భంగా స్వామి వార్లను దర్శించుకున్న అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో పెదపూడి మండలం కూటమి నాయకులు,పెదపూడి గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.